సాక్షి గుంటూరు

బుధవారం । 27 । సెప్టెంబర్ । 2023



దుర్గమ్మకు వెండి దీపకుందులు

విజయవాడ: ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు మంగళవారం వెండి దీప కుందులను కానుకగా సమర్పించారు.



కేడీసీసీబీకి నాఫ్స్కాబ్ అవార్డు

విజయవాడ : ఉత్తమ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుగా కేడీసీసీబీ నాఫ్స్కాబ్(నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్స్ కో ఆపరేటివ్ బ్యాంక్స్ లిమిటెడ్) అవార్డుకు ఎంపికైంది.

కూరగాయల అలంకరణలో గణపయ్య



పాత గుంటూరు: ఆర్. అగ్రహారంలో వాసవి యూత్ ఆధ్వర్యంలో 25వ శ్రీ విజయ గణపతి స్వామి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం స్వామిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించారు.

న్యూస్‌రీల్

వైభవంగా నృసింహుని పవిత్రోత్సవాలు



మంగళగిరి: లక్ష్మీనృసింహస్వామి పవిత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పవిత్రోత్సవాలలో భాగంగా మూడో రోజు మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు మూలవరులకు స్థపన, అగ్నిహోమం, స్వామి వార్లకు పవిత్ర సమర్పణ, హోమాలు, అష్టోరీతి, పారమార్థిక హోమాలు, పరివార దేవతలకు పవిత్ర సమర్పణ, ప్రసాదగోష్ఠి జరిగాయి. సాయంత్రం నిత్యహోమం, పంచసూక్త హోమం, మహాశాంతి హోమాలు నిర్వహించారు భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాలను ఆలయ ఈఓ ఎ.రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

28 నుంచి నరసరావుపేట ఎల్‌సీ గేటు మూత

లక్ష్మీపురం(గుంటూరు): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని నరసరావుపేటలో డబ్లింగ్ పనుల వల్ల ఈనెల 28 నుంచి అక్టోబర్ 1 వరకు ఎల్‌సీ గేటును మూసివేయనున్నట్లు రైల్వే శాఖ సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ మంగళవారం తెలిపారు. సాతులూరు–నరసరావుపేట–మనుమాక మధ్య డబ్లింగ్ పనుల జరుగుతున్న నేపథ్యంలో గేటును మూసివేస్తున్నట్టు వివరించారు. వాహనదారులు గమనించాలని కోరారు.

జాబ్‌మేళా వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వేమూరు: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 29న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. దీనికి సంబంధించి వాల్‌పోస్టర్లను మంగళవారం ఆయన గుంటూరులోని తన స్వగృహంలో ఆవిష్కరించారు. జాబ్ మేళాకు 20 కంపెనీలు తరలివస్తాయని, 950 మందికి ఉద్యోగావకాశాలు కల్పించే ఆస్కారం ఉందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజీరావు చెప్పారు. జీతం వారి విద్యార్హతను బట్టి రూ.10 వేల నుంచి రూ. 30 వేల వరకు ఉంటుందని వివరించారు. నిరుద్యోగులు ఈ జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రవికుమార్, బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడు మండలాల్లో వర్షం



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు జిల్లాలో అక్కడక్కడా మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడుతున్నాయి. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు ఏడు మండలాల్లో వర్షం పడింది. పొన్నూరు మండలంలో 16.4 మిల్లీమీటర్లు, పెదకాకాని 7, గుంటూరు పశ్చిమ 5.2, గుంటూరు తూర్పు 5, వట్టిచెరుకూరు 3.2, తాడేపల్లి 1.8, ప్రత్తిపాడు మండలంలో 1 మి.మీ చొప్పున వర్షం పడింది. సెప్టెంబర్ మాసం 26వ తేదీ వరకు సాధారణ వర్షపాతం 121.8 మి.మీ పడాల్సి ఉండగా, ఇప్పటి వరకు 187.6 మి.మీ వర్షపాతం నమోదైంది. రాగల రెండు రోజులూ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయల కనిష్ట ధర రూ.4,000, గరిష్ట ధర రూ.6,000, మోడల్ ధర రూ.5,000 వరకు పలికింది.

పంచప్రాణాలు పంచి..





బిడ్డా చల్ల'గుండె': కుమారుడి గుండెకు వీడ్కోలు పలుకుతున్న తల్లిదండ్రులు కట్టా రాజు, మల్లేశ్వరి చిత్రంలో సోదరులు సంతోష్, అభిషేక్ (అంతరచిత్రం) కృష్ణ గుండెను హెలికాప్టర్‌లో తరలిస్తున్న దృశ్యం

దివికేగిన యువకుడు

- తాను మరణించినా మరో ఐదుగురికి జీవితం
- బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవదానం
- ఆదర్శ నిర్ణయం తీసుకున్న తల్లిదండ్రులు

మరణశయ్యపై అచేతనంగా పడి ఉన్న కొడుకును చూసి కన్నపేగు కదిలి కదిలి కలచివేస్తున్నా.. దుఃఖం పొగిలి పొగిలి తన్నుకొస్తున్నా.. తీరని కడుపుకోత దావానలంలా తనువులను దహించి వేస్తున్నా.. విధిపై ఆక్రోశం కన్నీటిధారలు కడుతున్నా.. అంతరంగాన రేగిన ఆర్తనాదం నిశ్శబ్దంగా దేహాలను కంపింపజేస్తున్నా.. గుండెలను పిండేసే పెనువిషాదాన్ని పంటి బిగువనే భరిస్తూ ఆ తల్లిదండ్రులు కొండంత ఔదార్యం చూపారు. తమ కొడుకు చనిపోయినా మరికొందరికి పునర్జన్మనివ్వాలని తలంచారు. అవయవదానానికి అంగీకరించి ఆదర్శమూర్తులుగా నిలిచారు.

గుంటూరు మెడికల్, చిలకలూరిపేట: పల్నాడు జిల్లా చిలకలూరిపేట శాంతినగర్‌కు చెందిన కట్టా రాజు, మల్లేశ్వరి దంపతులకు ముగ్గురు సంతానం. రాజు తోపుడుబండిపై కూరగాయలు అమ్ముతూ, ఆటో నడుపుతూ ముగ్గురు పిల్లలను చదివిస్తున్నాడు. ప్రథమ సంతానం కృష్ణ (18) ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. రెండో కుమారుడు సంతోష్ తొమ్మిదో తరగతి, మూడో కుమారుడు అభిషేక్ 8వ తరగతి చదువుతున్నారు. ఈనెల 23న కాలేజీకి వెళ్లేందుకు బస్సు కోసం వేచి ఉన్న సమయంలో కృష్ణను ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రమాదంలో కృష్ణ తలకు బలమైన గాయం కావడంతో తల్లిదండ్రులు అతడిని మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు రమేష్ హాస్పిటల్‌కి తరలించారు. కృష్ణకు ఈనెల 25న బ్రెయిన్ డెడ్ అయింది. ఈ విషయాన్ని ఆస్పత్రి వైద్యులు తల్లిదండ్రులకు తెలియజేయడంతో గుండెలవిసేలా రోదించారు. చేతికంది వచ్చిన బిడ్డ తమను చూసుకుంటాడనుకునే సమయంలో ఇలా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో కన్నీరుమున్నీరయ్యారు. అంతటి బాధలోనూ తల్లిదండ్రులు గుండెను దిటవు చేసుకుని తమ బిడ్డ మరణం మరికొందరికి జీవితం ప్రసాదించాలని నిర్ణయించుకున్నారు. బిడ్డ అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు. కృష్ణ ఈనెల 19న తన 18వ పుట్టిన రోజు జరుపుకున్నాడు. పుట్టినరోజు జరుపుకున్న నాలుగురోజుల్లోనే ఇలా జరుగుతుందని ఊహించలేదని తల్లిదండ్రులు, స్నేహితులు విలపిస్తున్నారు.



కట్టుదిట్ట భద్రత మధ్య కృష్ణ గుండెను తరలిస్తున్న వైద్యులు

ఐదుగురికి పునర్జన్మ

కృష్ణ నేత్రాలు గుంటూరు సుదర్శిని కంటి ఆస్పత్రికి, లివర్‌ను విశాఖపట్నం కిమ్స్ హాస్పిటల్‌కు, ఒక కిడ్నీని విజయవాడ ఆయుష్ హాస్పిటల్‌కు, మరో కిడ్నీని రమేష్ హాస్పిటల్‌కు, గుండెను తిరుపతి పద్మావతి హాస్పిటల్‌కి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా, గ్రీన్‌చానల్‌లో తరలించారు. ఇప్పటికే తీవ్ర అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉండి అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తున్న ఐదుగురికి జీవితాలను ప్రసాదించనున్నట్టు వైద్యులు చెబుతున్నారు.

తిరుపతి వ్యక్తికి గుండె

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి తిరుపతిలో గుండె మార్పిడి అవసరమైన వ్యక్తి కోసం గుంటూరు నుంచి ప్రత్యేక హెలీకాప్టర్ ద్వారా గుండెను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. రోడ్డు మార్గం ద్వారా తరలించేసరికి విలువైన సమయం వృథా అవుతుందని ఆగమేఘాల మీద హెలీకాప్టర్‌ను రప్పించి, గ్రీన్ చానెల్ ద్వారా శస్త్ర చికిత్సకు మార్గం సుగమం చేశారు.

మరణంలోనూ పరోపకారం



కట్టా కృష్ణ నాకు మంచి మిత్రుడు. చిన్ననాటి నుంచి కలుపుగోలు స్వభావం కలిగినవాడు. ఇతరులకు సహాయం చేసే విషయంలో ఎప్పుడూ ముందుంటాడు. చివరకు మరణంలోనూ ఇతరులకు సహాయపడ్డాడు. మిత్రుడి మరణం తీవ్ర బాధ కలిగిస్తున్నా అతను చనిపోయినా ఇతరులకు ప్రాణదానం చేయడం గర్వంగా ఉంది.

– పాలపర్తి మోహనవంశీ, స్నేహితుడు

మంచితనానికి మారుపేరు



కృష్ణ మంచితనానికి మారు పేరు. బంధువులందరితో కలుపుగోలుగా ఉండేవాడు. ఈనెల 19న సంతోషంగా పుట్టిన రోజు జరుపుకున్నాడు. రోజుల వ్యవధిలోనే అందరినీ విడిచి కానరాని లోకాలకు వెళ్లడం మనసును కలచివేస్తోంది. అవయవ దానం ద్వారా ఐదుగురికి కొత్త జీవితాలు ఇచ్చిన కృష్ణతో స్నేహం, బంధుత్వం పంచుకోవడం గర్వంగా భావిస్తున్నా.

– పాలపర్తి నాని, స్నేహితుడు, మేనమామ కుమారుడు

జగనన్న గోరుముద్దకు వంట పాత్రలు

- సరికొత్త స్టీల్ పాత్రల పంపిణీ
- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరఫరా



గుంటూరు ఎడ్యుకేషన్: జగనన్న గోరుముద్ద ఆరగిస్తున్న విద్యార్థులకు మరింత శుచి, శుభ్రతతో ఆహార పదార్థాలను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలకు సరికొత్త వంట పాత్రలను సర్కారు సరఫరా చేసింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేసిన వంట పాత్రలు జిల్లాలోని పాఠశాలలకు చేరాయి. విద్యార్థుల అభిరుచి మేరకు ఎప్పటికప్పుడు సరికొత్త మెనూ ప్రకారం బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్న ప్రభుత్వం వంట చేసేందుకు వినియోగించే పాత్రలనూ ఎండీఎం ఏజెన్సీలకు ఉచితంగా పంపిణీ చేస్తోంది. కొత్తగా పంపిన వంట పాత్రలపై జగనన్న గోరుముద్ద లోగోను ముద్రించింది. వాటిని ఇతర కార్యక్రమాలకు వినియోగించకుండా చర్యలు చేపట్టింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా విభజించి, వేర్వేరు సైజుల్లో పాత్రలను పంపిణీ చేసింది. గతంలో అల్యూమినియం పాత్రలు ఉండేవి. ఇప్పుడు స్టీల్ పాత్రలను సరఫరా చేసింది. గుంటూరు జిల్లాలోని 1,070 పాఠశాలల్లో 764 పాఠశాలలకు వంట పాత్రలు వచ్చాయి. జిల్లాలో మొత్తం 1,04,000 మంది విద్యార్థులు ఉండగా, 85 వేలమందికిపైగా విద్యార్థులు రోజూ జగనన్న గోరుముద్దను ఆరగిస్తున్నారు. పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర కార్యాలయంలోని మధ్యాహ్న భోజన పథక విభాగం నుంచి నేరుగా మండల కేంద్రాలకు పంపిన వంట పాత్రలను మండల విద్యాశాఖాధికారులు ఆయా పాఠశాలలకు పంపించారు.

గణేశ్ నిమజ్జనంలో అపశ్రుతి

- చెరువులో మునిగి ముగ్గురు మృత్యువాత
- అందరూ వలస కార్మికులే
- గణపవరం గ్రామంలో దుర్ఘటన

నాదెండ్ల: వినాయకుని విగ్రహం నిమజ్జనం చేసేందుకు చెరువులోకి దిగిన ముగ్గురు మృత్యువాత పడిన ఘటన గణపవరం గ్రామంలో సోమవారం జరిగింది. సుదూర ప్రాంతాల నుంచి పొట్టకూటి కోసం వలస వచ్చి కూలిపని చేసుకుని జీవిస్తున్న మూడు కుటుంబాల్లో విషాదం నెలకొంది. పోలీసుల కథనం ప్రకారం.. గణపవరంలోని ఓ స్పిన్నింగ్ మిల్లులో బేల్‌దారీ కార్మికుడిగా మహారాష్ట్రకు చెందిన ముఖేష్‌మోతిరామ్ ఖోటే (39) పనిచేస్తుంటాడు. ప్రకాశం జిల్లా మార్కాపురం గ్రామానికి చెందిన భాగ్యం ప్రవీణ్ (18), శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం బొమ్మిడివానిపేటకు చెందిన కోన వసంతకుమార్ (18) తల్లిదండ్రులు కంపెనీ క్వార్టర్లలో నివాసం ఉంటూ అక్కడే కూలీలుగా పని చేస్తుంటారు. ప్రవీణ్, వసంత్‌కుమార్ ప్రస్తుతం ఖాళీగానే ఉంటున్నారు. వినాయక చవితి సందర్భంగా ముఖేష్ ఇంట్లో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు సోమవారం ముఖేష్, ప్రవీణ్, వసంత్ వేలూరు రోడ్డులోని ప్రభువు చెరువుకు సాయంత్రం 6 గంటలకు వెళ్లారు. 9 గంటలైనా ముగ్గురూ తిరిగి రాకపోయేసరికి ప్రవీణ్, వసంత్ తల్లిదండ్రులు ఆందోళనకు గురై చెరువు వద్దకు వెళ్ళారు. అక్కడ వారి చెప్పులు, బైక్, సైకిల్, సెల్‌ఫోన్లు కనిపించాయి. దీంతో పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చెరువులో గాలించగా రాత్రి 11 గంటల సమయంలో భాగ్యం ప్రవీణ్ మృతదేహం లభించింది. అర్ధరాత్రి ఒంటి గంట వరకూ వెతికినా మిగిలిన వారి జాడ కానరాక పోవడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. ఉదయాన్నే మళ్లీ గాలింపు చేపట్టగా ముఖేష్ మోతిరామ్‌ఖోటే మృతదేహం లభ్యమైంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కోన వసంతకుమార్ మృతదేహం లభ్యమైంది. ముగ్గురి మృతదేహాలను చిలకలూరిపేట ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. రూరల్ ఎస్సై రాజేష్ కేసు నమోదు చేశారు.



చెరువు వద్ద గాలింపు చర్యలను పరిశీలిస్తున్న కుటుంబ సభ్యులు, స్థానికులు

అడుగు విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళ్లి..

వినాయక చవితి సందర్భంగా ముఖేష్ నివాసంలో అడుగు ఎత్తు గల వినాయకుని విగ్రహం ఏర్పాటు చేసి సోమవారం వరకూ పూజలు జరిపారు. మహారాష్ట్రలో నివాసం ఉండే తల్లి మృతి చెందిందని కబురు రావటంతో పూజలు నిలిపివేసి వినాయకుని నిమజ్జనం చేసేందుకు క్వార్టర్లలో ఉండే ప్రవీణ్, వసంత్ సహాయం కోరాడు ముఖేష్. తాను సైకిల్‌పై, ప్రవీణ్, వసంతకుమార్ ఇద్దరూ బైక్‌పై విగ్రహాన్ని తీసుకుని చెరువు వద్దకు వెళ్ళారు. ముగ్గురూ ఎంతసేపటికీ తిరిగి రాకపోయేసరికి 9 గంటల సమయంలో కుటుంబ సభ్యులు వెతుక్కుంటూ చెరువు వద్దకు వెళ్లి అందులో మునిగినట్టు గుర్తించారు.



కోన వసంత్ మృతదేహం వద్ద విలపిస్తున్న తండ్రి రామారావు

అనాథలుగా ముగ్గురు చిన్నారులు



ముఖేష్‌మోతిరామ్ ఖోటే ముగ్గురు పిల్లలతో ఏడాది క్రితం గణపవరం వచ్చి స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తూ క్వార్టర్లలో ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటున్నాడు. ఈయన భార్య రెండేళ్ల క్రితం వదిలి వెళ్లిపోయింది. ఇద్దరు చిన్నారులు గ్రామంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. మూడో చిన్నారి రెండేళ్ల పాప కావటంతో ముఖేష్ అల్లారుముద్దుగా పెంచుతున్నాడు. తండ్రి మృతితో ముగ్గురు చిన్నారులు అనాథలుగా మారారు.

ఐటీఐ పాసై ఉద్యోగ వేటలో ఉండగా..



శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం దమ్మిడివానిపేట గ్రామానికి చెందిన కోన రామారావు పదేళ్లుగా స్థానిక కంపెనీ క్వార్టర్లలో ఉంటూ పనులకు కావలసిన కూలీలను సరఫరా చేసే మేస్త్రీగా వ్యవహరిస్తున్నాడు. ఈయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తెకు వివాహం కాగా, కుమారుడు వసంత్‌కుమార్ చిలకలూరిపేటలోని ఏఎంజీలో ఐటీఐ ఎలక్ట్రికల్ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఉద్యోగ వేటలో ఉన్నాడు. అతను ఇప్పుడు మరణించడంతో రామారావుతోపాటు ఆయన భార్య గుండెలవిసేలా రోదిస్తున్నారు.

సాయంగా వెళ్లి..



ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణానికి చెందిన భాగ్యం పుల్లయ్య, విజయమ్మ దంపతులు నాలుగేళ్లుగా కంపెనీ క్వార్టర్లలో నివాసం ఉంటూ పనులకు వెళ్తున్నారు. స్వస్థలంలో ఎలాంటి పనులు లేకపోవటంతో నాలుగేళ్ళ క్రితం వలస కార్మికులుగా వచ్చి పనిచేసుకుంటున్నారు. వీరికి ఇద్దరు సంతానం కాగా, పెద్దకుమారుడు ఉద్యోగం చేస్తున్నాడు. ప్రవీణ్ చదువు పూర్తి చేసి తల్లిదండ్రులతో ఉంటున్నాడు. ప్రవీణ్ ముఖేష్‌కు సాయంగా వెళ్లి మృతి చెందడంతో పుల్లయ్య, విజయమ్మ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

పిడుగుపాటుకు ఇద్దరు మహిళా కూలీల దుర్మరణం



దొడ్డ సువార్త



బిల్లా ప్రభావతి

మేడికొండూరు: మందపాడు గ్రామంలో మంగళవారం పిడుగుపాటుకు ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం పాలయ్యారు. గ్రామానికి చెందిన దొడ్డ సువార్త (45), బిల్లా ప్రభావతి (22) గ్రామంలోని మిరప మొక్కలు నాటేందుకు వెళ్లారు. పని చేస్తుండగా ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగుపడడంతో ఘటనా స్థలంలోనే మహిళలు మృతిచెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తహసీల్దారు శ్రీనివాసశర్మ బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయం అందజేశారు. మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద మంగళవారం 4,012 క్యూసెక్కులు విడుదల చేశారు. హైలెవల్ కాలువకు 236, బ్యాంక్ కెనాల్‌కు 1,343, తూర్పు కెనాల్‌కు 454, పశ్చిమ కెనాల్‌కు 154, నిజాంపట్నం కాలువకు 328, కొమ్మమూరు కాల్వకు 2,080 క్యూసెక్కులు విడుదల చేశారు.

పేదలకు ఆరోగ్య సురక్ష వరం

- కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి
- పొనుగుపాడులో పైలెట్ ప్రాజెక్టు వైద్యశిబిరం

ఫిరంగిపురం: పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరమని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. పొనుగుపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పైలెట్ ప్రాజెక్టుగా మంగళవారం నిర్వహించారు. శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి వైద్యసేవలు అందిస్తున్న వైద్యులను, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వైద్యపరీక్షలు చేసే గదిని ప్రారంభించిన కలెక్టర్

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి వైద్యపరీక్షలు చేసే గదిని ప్రారంభించారు. కంప్యూటర్లలో పేరు నమోదు చేసే సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేర్ల నమోదు చేసే సమయంలో తప్పనిసరిగా రోగుల ఫోన్ నంబర్ ఉండేలా చూడాలని చెప్పారు. అనంతరం వైద్యపరీక్షలు చేసే వైద్యులతోనూ, పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన ప్రజలతోనూ మాట్లాడారు. వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా పరీక్షలు చేయించుకున్న 16 మందికి కలెక్టర్ కళ్లజోళ్లు అందజేశారు. గ్రామీణప్రాంతాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా వైద్యులు పరీక్షలు చేసి మందులు అందజేస్తారని చెప్పారు.



కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీఎంహెచ్‌వో శ్రావణ్‌బాబు

అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యం

రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ చెప్పారు. పొనుగుపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహారం తయారీ స్టాల్‌ను పరిశీలించారు.

కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేఐమ్మ, ఎంపీపీ షేక్.షహేలా నర్గీస్, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ జి.చంద్రం, సర్పంచ్ పి.మధుసూధనరావు, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మయ్య, గేరా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు

గుంటూరు ఎడ్యుకేషన్: స్థానిక సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఆర్ జ్యోత్స్న కుమారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ జువాలజీ, కెమిస్ట్రీ, ఎంఏ ఎకనామిక్స్, ఇంగ్లిష్, తెలుగు కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి, అర్హత గల విద్యార్థినులు దరఖాస్తు చేయాలని సూచించారు. పీజీలో ప్రవేశం పొందిన విద్యార్థినులకు జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన అందుతాయని, వీటితో పాటు అర్హులైన విద్యార్థినులు ప్రతిభా ఉపకార వేతనాలు పొందవచ్చని తెలిపారు. హాస్టల్ వసతి, ల్యాబ్ సౌకర్యం, డిజిటల్ తరగతిగదులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థినులు ఆయా సబ్జెక్టుల వారీగా ప్రవేశాల కోసం జువాలజీ (9246452235), కెమిస్ట్రీ (9985904415), ఎకనామిక్స్ (9440830278) నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

యార్డుకు 39,228 బస్తాల మిర్చి

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 39,228 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 37,126 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి 26,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.10,500 నుంచి రూ.21,500 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.10,000 నుంచి 23,200 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 12,254 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా జాషువా జయంతి వారోత్సవాలు



జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాణిక్య వరప్రసాద్

పాత గుంటూరు: మహాకవి జాషువా కళా పీఠం వ్యవస్థాపకులు మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆధ్వర్యంలో జాషువా జయంతి వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం కన్నావారి తోటలోని జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాంగణంలో మాదిగ జన సేవా సమితి ఆధ్వర్యంలో దళిత లిటరరీ ఫెస్టివల్ సభ నిర్వహించారు. మాదిగ జనసేవా సమితి సలహాదారు అత్తోట జోసెఫ్ అధ్యక్షత వహించి మాట్లాడారు. సేవా సమితి, జాషువా కళాపీఠంతో కలిసి జాషువా సాహిత్యాన్ని ప్రచారం చేస్తుందని తెలిపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో జాషువా రచనలు ప్రచారం చేసేందుకు జాషువా జయంతి వారోత్సవాలు నిర్వహిస్తూ జాషువా సాహిత్యం యువతకు చేరువ చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాదిగ జనసేవా సమితి అధ్యక్షులు పినపాటి మోహనరావు, కార్యదర్శి పరంగి సత్యరాజు, సభ్యులు కోట మోహనరావు, కందుల ప్రసాదరావు, చుండూరు జాషువా, కట్టేపోగు ఉదయ భాస్కర్, సొపాటి రమేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పరిసపోగు సునీల్ కుమార్, సుద్దపల్లి సుకుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి దాసరి జాన్ బాబు, నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస రెడ్డి, పలువురు కవులు, కళాకారులు, జాషువా అభిమానులు, పాల్గొన్నారు. జాషువా పద్యాలను చంద్రపాల్, బాబు రావు, కట్టేపోగు ఉదయ భాస్కర్, బిల్లా జాన్ బాబు, కమల కుమారి వీనుల విందుగా ఆలపించారు.

విజ్ఞాన్‌కు క్యూఎస్ ఐ-గేజ్ డైమండ్ రేటింగ్

ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్



గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ నుంచి పత్రాన్ని తీసుకుంటున్న రిజిస్ట్రార్ రఘునాథన్

చేబ్రోలు: లండన్‌లోని క్యూఎస్ ఇంటెలిజెన్స్ యూనిట్ ప్రతిష్టాత్మకంగా ప్రకటించే క్యూఎస్ ఐ-గేజ్ ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్‌లో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకు డైమండ్ రేటింగ్–ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ లభించింది. ఇందుకు సంబంధించిన అధికారిక ధ్రువపత్రాన్ని చెన్నైలోని ట్రిడెంట్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో డైమండ్ రేటింగ్–ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ సర్టిఫికెట్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ చేతుల మీదుగా విజ్ఞాన్ రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్ మంగళవారం అందుకున్నారు. రిజిస్ట్రార్ రఘునాథన్ మాట్లాడుతూ 9 విభాగాల్లోని అంశాల్లో విజ్ఞాన్ యూనివర్సిటీకు 90 శాతం స్కోరుతో డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్ సాధించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకు క్యూఎస్ ఐ-గేజ్ డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్ రెండేళ్ల పాటు లభించిందని తెలియజేశారు. అకడమిక్ రెపుటేషన్, ఎంప్లాయర్ రెపుటేషన్, విద్యార్థుల నిష్పత్తికి తగ్గట్లుగా అధ్యాపకులు, స్కోపస్ జర్నల్స్‌లో పరిశోధన పేపర్లు ప్రచురించడంతో పాటు అధ్యాపకుల సైటేషన్స్ ఎక్కువగా ఉండటం, ఇంటర్నేషనల్ విద్యార్థులు కూడా సరైన నిష్పత్తిలో ఉండటం, ఎక్కువ మంది విద్యార్థులను వివిధ దేశాలకు చెందిన యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుని స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహించడం వలనే తమయూనివర్సిటీకు ఉత్తమ రేటింగ్ అక్రిడిటేషన్ లభించిందని వెల్లడించారు. డైమండ్ రేటింగ్ రావటం పట్ల చైర్మన్ లావు రత్తయ్య హర్షం వ్యక్తం చేశారు.

ఆంధ్రా సంక్షేమ పథకాలకు దేశవ్యాప్త కీర్తి

- మహిళలు, చిన్నారుల కోసం ఎన్నో పథకాలు అమలు
- ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



మాట్లాడుతున్న రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ

గుంటూరు వెస్ట్: మహిళలు, చిన్నారులు, బాలింతల ఆరోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా కీర్తించబడుతున్నాయని ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ కొనియాడారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జాతీయ మహిళా కమిషన్ సౌజన్యంతో 6వ రాష్ట్రీయ పోషణ్ మహోత్సవం–2023 జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినాతో కలిసి పాల్గొన్న వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలన్నది ముఖ్యమంత్రి అభిలాషన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో మహిళల ఆరోగ్యం చాలా వరకు బాగుపడిందన్నారు. ఈ నెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. తొలుత పైలట్ ప్రాజెక్ట్‌గా ఫిరంగిపురంలో ప్రారంభమవుతుందని చెప్పారు.

వైద్య రంగంలో పెనుమార్పులు

ప్రపంచ వ్యాప్తంగా వైద్య రంగంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఐక్యరాజ్య సమితిలో దీనిపై విస్తృత చర్చలు జరిగాయని, పలు తీర్మానాలు ఆమోదించారన్నారు. 5–18 ఏళ్ల మధ్య ఉన్న ఆడపిల్లల్లో 70 శాతం రక్తహీనత ఉన్నట్లు గుర్తించారన్నారు. పాఠశాలల్లో సైతం చిన్నారుల ఆరోగ్యం కోసం బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. 2030 నాటికి సమస్యలు పూర్తిగా పరిష్కారమవ్వాలంటే ప్రజల సహకారం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.

సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ కుటుంబానికి, సమాజానికి ఆడపిల్ల ఎంతో ముఖ్యమన్నారు. వారి కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయని చెప్పారు. అనంతరం వాసిరెడ్డి పద్మ, కలెక్టర్, హెనీ క్రిస్టినాలు మహిళా శిశు సంక్షేమ శాఖ తృణధాన్యాలతో ఏర్పాటు చేసిన పౌష్టికాహార కేంద్రాలను పరిశీలించారు. సమావేశంలో రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి శ్రీలక్ష్మి, సభ్యురాలు రికియా బేగం, రీసోర్స్ పర్సన్ డాక్టర్ పద్మలత, డాక్టర్ కె.విశ్వేరరావు, ఐసీడీఎస్ పీడీ బి. మనోరంజని, బాలస్వామి పాల్గొన్నారు.

రాజ భాషపై రైల్వే ఉద్యోగులకు అవగాహన

డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ

లక్ష్మీపురం: రాజభాషపై రైల్వే ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలని డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ సూచించారు. స్థానిక పట్టాభిపురంలోని గుంటూరు రైల్వే డివిజన్ డీఆర్‌ఎం కార్యాలయ ప్రాంగణంలో హిందీ రచయిత భర్తేందు హరిశ్చంద్ర జయంతిని మంగళవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన రాజ భాష కార్యక్రమాన్ని ఈనెల 14వ నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం డివిజనల్ అధికారిక భాషా అమలు కమిటీ సమావేశంలో పలు అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం సైమాన్, శ్రీనివాస్, రాజ భాష అధికారి ఎ.మహేష్ కుమార్, సీనియర్ డీసీఎం దినేష్‌కుమార్ పాల్గొని ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

అండర్ - 19 ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో భవానీ దేవి, కోటేశ్వరమ్మ

బాపట్ల అర్బన్: ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ –19 విభాగంలో రైఫిల్ షూటింగ్, చెస్, రోప్ స్కిప్పింగ్, బాల బాలికల ఎంపికలు మంగళవారం స్థానిక అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జరిగాయి. ఉమ్మడి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికలను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భవానీదేవి ప్రారంభించారు. ఈ పోటీలలో ఉమ్మడి జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా యు.ఉదయ భాస్కర్, ఎస్.సుధాకర్ రెడ్డి, పి.శాంతకుమారి, ఎం.గోపి, ఏఎంజీ రాజు, గురునాథ్, శ్రీహరి, ఎంఎస్‌కే మెహబూబీ, ఎస్.కె. నాగుల్ మీరాబీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ గుంటూరు జిల్లా తరపున పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

చెస్ (బాలికల విభాగం): ఎం.జ్యోత్స్న (వి.పి.సౌత్), వి.మౌనిక (ఏఎంజి), పి.మేఘన (ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాపట్ల), కె.మేరీ గ్రేస్ (ఏపీఎస్‌డబ్ల్యూఆర్ అమరావతి), ఎం.పునీత, (ఏపీఎస్‌డబ్ల్యూఆర్ ఆర్.కె.పి)

బాలుర విభాగం: బి.శివగోపీకృష్ణ (ఏపీ మోడల్, వినుకొండ), ఎస్.బన్నీ రూపేస్, (విశ్వసాయి, వినుకొండ), ఎ.సూర్య తేజ (ఏఎంజీ, సిహెచ్ పేట), ఈహెచ్ఆర్ ఫణీంద్ర, (ఎస్.వి.ఆర్.ఎం, నగరం), వి.లోకేష్ నాయక్ (ఏఎంజీ, సిహెచ్ పేట)

రోప్ స్కిప్పింగ్ (బాలికల విభాగం): కె.బ్యూలా (వి.పి.సౌత్), ఎస్.కె. షాజహాన్ (వేగ దేవి ఎన్నార్ట్రీ), డి.మీరాబీ, (ఏఎంజీ సిహెచ్ పేట), కె.అనూష (ఏపీఎస్ బాపట్ల), ఎం.హారిక (ఏఎంజీ సిహెచ్ పేట), బాలుర విభాగం : పి. ముఖేష్, యు. హరికృష్ణ, బాల వెంకట గోపీనాథ్, నజీర్, మనోజ్ కుమార్

ఆర్ష విజ్ఞాన నిధి వీరరాఘవాచార్యులు

- జయంతి సభలో వక్తలు
- 3డి డిజిటల్ శిల్పకారుడు కాటూరి శ్రీహర్షకు డాక్టర్ కొండూరు పురస్కారం ప్రదానం



డాక్టర్ కొండూరు పురస్కారాన్ని అందుకుంటున్న కాటూరి శ్రీహర్ష

తెనాలి: దర్శనాచార్య, కళాప్రపూర్ణ డాక్టర్ కొండూరు వీరరాఘవాచార్యులు శిల్పం, సాహిత్యం, సంస్కృతం, యోగ రంగాల్లో పాండితిని సాధించిన గొప్ప ఆర్ష విజ్ఞాన నిధి అని వక్తలు పేర్కొన్నారు. డాక్టర్ కొండూరు వీరరాఘవాచార్యులు ధర్మనిధి, ఆలపాటి కళావతీ రవీంద్రపీఠం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం జయంతి సభ నిర్వహించారు. సభకు రవీంద్రపీఠం అధ్యక్షుడు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. విశ్రాంత తెలుగు పండిట్ తుమ్మోజు రామలక్ష్మణాచార్యులు మాట్లాడుతూ, ఆర్ష విజ్ఞానాన్ని అధ్యయనం చేసి, పరిశోధించిన డాక్టర్ వీరరాఘవాచార్యులు ఆధునిక విజ్ఞాన దృక్కోణం నుంచి తరచి చూసి, అర్థం చేసుకుని జనకల్యాణం కోసం సులభ శైలిలో సామాన్యులకు అందించిన మహానుభావుడిగా చెప్పారు. తెలుగు సాహిత్యంలో నాటకం, నవల, కావ్యం, కవిత, కథ, కథానికలు..అన్ని శాఖలను ఆయన సృజించారని తెలిపారు. ఆధునిక 3డీ టెక్నాలజీలో శిల్పకళా రచన చేస్తున్న కాటూరి శ్రీహర్షకు డాక్టర్ కొండూరు పురస్కారాన్ని ప్రదానం చేయటం సముచితమని చెప్పారు. పూరిలోని రాష్ట్రీయ సంస్కృత ప్రస్థాన్ విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య చంద్రపాటి నాగవరప్రసాదరావు మాట్లాడుతూ డాక్టర్ కొండూరుతో తనకు గల అనుబంధాన్ని స్మరించుకున్నారు. విశ్రాంత బ్యాంక్ అధికారి జీవీజీ ఆచారి మాట్లాడుతూ శిల్పశాస్త్ర నిపుణులకు జ్యోతి వంటి డాక్టర్ వీరరాఘవాచార్యులుకు తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడ్డారు. సభానంతరం కాటూరి శ్రీహర్షను కొండూరు వీరరాఘవాచార్యులు పురస్కారం ప్రదానం చేశారు. పట్టణంలోని వివిధ చిత్రకళా, శిల్పకళా సంస్థల నిర్వాహకులు శ్రీహర్షను సత్కరించారు. ఈఎల్‌వీ అప్పారావు స్వాగతం పలికిన సభలో కొండూరు శివప్రసాద్, లైబ్రేరియన్ కావూరి రమాదేవి మాట్లాడారు. ప్రముఖ శిల్పకారులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర, డాక్టర్ కొండూరు వీరరాఘవాచార్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో లివర్ మార్పిడి ఆపరేషన్లకు రంగం సిద్ధం



జీజీహెచ్‌లో పరిశీలన చేస్తున్న లివర్ మార్పిడి నిపుణుల బృందం

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. స్విమ్స్(తిరుపతి) నుంచి నలుగురు సభ్యులతో కూడిన బృందం మంగళవారం ఆస్పత్రిని సందర్శించింది. డాక్టర్ వి.వెంకట్రామిరెడ్డి, డాక్టర్ వి.వి.రమేష్ చంద్ర, డాక్టర్ అలోక్ సమన్తరీ, డాక్టర్ ఎస్.రుక్మమన్ గడలు జీజీహెచ్‌లోని సీటీవీఎస్ ఆపరేషన్ థియేటర్, బ్లడ్ బ్యాంక్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వార్డును పరిశీలించారు. థియేటర్లలో వసతులు, పరికరాలు అందుబాటులో ఉన్నాయో లేదోనని పరిశీలించారు. జీజీహెచ్‌లో కాలేయ మార్పిడి చేసేందుకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. ఈ సందర్భంగా గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ త్వరలోనే కాలేయ మార్పిడి ఆపరేషన్లకు అనుమతి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. కార్యక్రమంలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి డాక్టర్ అనుమల కవిత, డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ గోవిందా నాయక్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ బత్తుల వెంకటసతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.


కేఎల్‌యూలో ప్రపంచ ఎడ్యుకేషన్ మీట్



ప్రపంచ ఎడ్యుకేషన్ మీట్‌ను ప్రారంభిస్తున్న కేఎల్‌యూ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు

తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ సంబంధాల విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎడ్యుకేషన్ మీట్‌ను మంగళవారం నిర్వహించారు. వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ మాట్లాడుతూ వర్సిటీలో చదువుకుని ఆపై విదేశాలలో ఉన్నత విద్య కోసం వెళ్లాలనుకునే వారి కోసం ఈ ఎడ్యుకేషన్ మీట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమెరికా, కెనడా, ఇటలీకి చెందిన పది ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారని అన్నారు. విద్యా సాంకేతి రంగాలతో పాటు పరిశోధనా పరంగానూ వస్తున్న పలు మార్పులను ఆకళింపు చేసుకొని ఆయా రంగాల్లో దేశాభివృద్ధిలో సహకరిస్తున్న యూనివర్సిటీలను ప్రశంసించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ సంబంధాల విభాగ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు పాల్గొన్నారు.

29 నుంచి బాలబాలికల హ్యాండ్‌బాల్ టోర్నీ



తెనాలి: ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 67వ రాష్ట్రస్థాయి అండర్–17 బాలబాలిల హ్యాండ్‌బాల్ పోటీలు ఈనెల 29వ తేదీ నుంచి తెనాలిలో నిర్వహించనున్నారు. పట్టణంలోని స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కమిటీ నిర్వహణలో స్థానిక చెంచుపేటలో 'శాప్' నిర్వహణలోని అన్నాబత్తుని సత్యనారాయణ స్టేడియంలో ఈ పోటీలను మూడురోజులపాటు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి స్కూల్‌గేమ్స్ బాలబాలికల జట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, అఫీషియల్స్ కలిపి మొత్తం 520 మంది హాజరు కానున్నారు. స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్, డబుల్ హార్స్ మినపగుళ్ల సంస్థ అధిపతి మునగాల శ్యాంప్రసాద్ సౌజన్యంతో నిర్వహించనున్న ఈ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం సాయంత్రం డబుల్‌హార్స్ సంస్థ జనరల్ మేనేజర్ కృష్ణప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వినయ్‌కుమార్ ఆవిష్కరించారు. హ్యాండ్‌బాల్ కోచ్ కె.నాగరాజు, బి.వెంకటేశ్వరరావు, కిషోర్, సునీల్ పాల్గొన్నారు.

జీబీసీ కాల్వలో పడి వ్యక్తి మృతి

ముప్పాళ్ల: ప్రమాదవశాత్తూ కాల్వలో జారి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పలుదేవర్లపాడు గ్రామసమీపంలోని గుంటూరు బ్రాంచి కాలువ(జీబీసీ) మలుపు వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగింది. సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. అమరావతి మండలం ధరణికోటకు చెందిన వేముల గోపీనాథ్(26) ద్విచక్ర వాహనంపై తన మిత్రుడు శ్యామ్‌ను పలుదేవర్లపాడులోని తన పిన్నిని ఇంటివద్ద వదిలి ఇంటికి బయలుదేరాడు. మార్గంమధ్యలో జీబీసీ కాల్వపై మలుపు తిరిగే క్రమంలో గమనించక నేరుగా కాల్వలోకి జారి పడ్డాడు. తెల్లవారుజామున కాల్వకట్టపై ద్విచక్రవాహనం, కాల్వలో మృతదేహం పడి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఆ మేర సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ APOSS ద్వారా డైరెక్ట్ 10th, ఒకే సంగలో ఇంటర్ / 3సం॥లలో BSc, BCom, BA, PG లలో ఆంధ్రా, SV, నాగార్జున యూనివర్శిటీలలో ప్రవేశానికి అవకాశములు కలవు. 4/18 బ్రాడీపేట, గుంటూరు ✆ 9848448079

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, MCA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discontinued) Exams in October/November ✆ : 73383 76874

REAL ESTATE

FLAT FOR SALE

■ గుంటూరు నల్లపాడు జంక్షన్‌లో మెయిన్ రోడ్ మీద రీసేల్ ఫుల్ ఫినిష్డ్ 2BHK ఫ్లాట్స్ 30 లక్షలు మాత్రమే. (ఫుల్ బ్యాంక్ లోన్‌తో) గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. 9441692934

HOUSE FOR SALE

■ చిలకలూరిపేట సుబ్బయ్యతోటలో డోర్ నెం. 26-123, శ్రీ చైతన్య టెక్నోస్కూల్ ఎదురు బజారులో అన్ని వసతులతో కలిగిన ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. 8919182639

LAND FOR SALE

■ పొన్నూరు, విద్యానగర్‌లోని లక్ష్మీ థియేటర్ దగ్గరలో గల 10 సెంట్లు, 484 గ॥ ఖాళీస్థలం (సౌత్‌ఫేస్) అమ్మకమునకు కలదు. సంప్ర: 81061 95430

PLOT FOR SALE

■ 22 సెంట్లు 6.50 లక్షలకే (దసరా ఆఫర్) ప్రకాశంజిల్లా, ముండ్లమూరు దగ్గరలో 4 సం.గల ఎర్రచందనం మొక్కలతో పూర్తి డెవలప్‌మెంట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥ ✆ 79010 92222.

SERVICES

CONSULTANCY

■ రామకృష్ణ గ్రూపు (Man Power Supply Company) VJA-HYD. అన్ని రకాల ఆఫీసు / కంపెనీ/ వ్యాపార సంస్థలకు ఆఫీస్ స్టాఫ్ పంపగలము. ✆ 9281452835, 9281452845

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 74164 84247

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ (100% జెన్యూన్) సంప్ర : ✆ 945 945 3338

TOURS & TRAVELS

■ కార్తీకపౌర్ణమి సందర్భంగా కాశీయాత్ర 22-11-2023, ద॥పూరి, కోణార్క్, భువనేశ్వర్, సాక్షి గోపాల్, అలహాబాద్, సీతామఢి, 9రోజులు టి॥ ఒక్కింటికి 10500. ST ట్రావెల్స్. 9885853240

MISSING

■ గుంటూరుసిటీ, గాంధీనగర్, వినాయకుడి వెనక వైపు స్కూల్ ప్రక్కన, డోర్ నెం॥19-13-29 రు కా గోగ సాని వీరాంజనేయులు గారి కుమార్తె గోగసాని సాయి మౌనిక అనునేను 12-09-2023వ తేదీన గుంటూరు, నగరంపాలెం రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి గాంధీనగర్‌లోని మా ఇంటికి ఆటోలో వెళ్ళుచుండగా మా ఆస్తికి సంబంధించిన 3846/2008 నెంబర్ గల ఒరిజినల్ లింక్ దస్తావేజులు ఉన్న కవర్ పోయినది. ఎవరికైనా దొరికిన ఎడల తెలియపరచగలరు. 9392788685

WANTED

■ ప్రముఖ గోవా, బ్యాంకాక్ టూరిజం కంపెనీ నందు పనిచేయుటకు రిటైర్డ్ ఉద్యోగులు, స్టూడెంట్స్, వాలంటీర్లకు అవకాశం కలదు. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 96761 23463

■ శ్రీరామ్‌చిట్స్ గుంటూరు, మంగళగిరి, చిలకలూరిపేట, చేబ్రోలు, పేరేచర్ల, తెనాలి, బాపట్ల, రేపల్లె, పొన్నూరు, నగరం, చెరుకుపల్లి బ్రాంచెస్ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. Qul: ఏదైనా డిగ్రీ ప్రొవిజన్ ఉండవలెను. Age: 30సం॥ మాత్రమే. 8008055100, 9502155882, 9100042655

■ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నందు పనిచేయుటకు లేడీ కౌన్సిలర్స్, టెలికాలర్స్ కావలెను. ఓవర్సీస్ ఎడ్యుకేషన్‌లో అనుభవం గలవారికి ప్రాధాన్యత. అర్హత: డిగ్రీ, MBA, Sal: 10K-15K ✆ 9502433551

■ GNT అరండల్‌పేట + కాకానిరోడ్‌లో వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ 70 కావలెను. నోటార్గెట్స్, జీ:8000-15000 P/T, F/T స్పాట్ జాయినింగ్ ✆ 7780169456, 9985428073

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో గుంటూరు, తెనాలి కొలకలూరు ఏరియాలలో 12గం॥ పనిచేయుటకు లేడీసెక్యూరిటీగార్డులుకావలెను.జీ:12గం-12000 సబ్సిడీ మీల్స్ ✆ 9553013430, 9347294830

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926

■ Wanted Male Store Keepers Qualification Any Degree Need System Knowledge, Salary upto 15000/-. Timings: 6 AM to 4 PM, Sunday Holiday, Place of work Guntur Brodipeta and Pedapalakaluru. Contact: 89784 80435

■ గుంటూరు బోయపాలెం, మార్టూరు సమీపంలోగల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీ గార్డ్స్ M/F కావలయును. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం కలదు. 9848091341, 9966701327

■ Wanted Sales Executives for NEXA Car Showrooms in Guntur. Experience/ Freshers in Sales can apply. 9100787054

■ గుంటూరు రాజాగారితోట 4వ లైనులోని పవన్ బాలాజీ మోటార్స్ & ఫైనాన్స్ సంస్థ నందు పనిచేయుటకు కంప్యూటర్ అనుభవం గల ఆఫీస్ స్టాఫ్ M/F కావలెను.సం: 9493447269, 9908587779

■ తాడేపల్లి హైవే ప్రాంతములో 12 గం॥ పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్ర॥ 99595 76707

■ తెనాలి లోకల్ & పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. సమయం 12 గం॥ అనుభవమును బట్టి శాలరీ ఇవ్వబడును. ✆ 9666228570 / 9493648570

■ మా అకాడమీ అందించే కోర్సుల గురించి స్కూల్స్‌కి వెళ్ళి చెప్పి రావడానికి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ TA+DA 15,000/- (వారానికి) సంప్ర: 6301573257

■ Wanted Lady Teacher for Primary Classes and to Teach Math upto VII Class. Sri Satya Sai Ideal School, Sangadigunta, Guntur-3. Ph.No: 0863-2222114

■ యాడ్ ఏజెన్సీ నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్ ఫొటోషాప్ & కొరల్‌డ్రా వచ్చిన డిజైనర్స్ కావలెను.3 Yrsఅనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత అరండల్‌పేట, గుంటూరు. 7702834555

■ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు P/T, F/T వెయిటర్లు, సప్లయర్లు కావలెను. రూం+భోజన సౌకర్యం సంప్రదించండి: 9573271161, 8143198968

■ గుంటూరు, బ్రాడీపేట హోటల్ సింధూరిలో పనిచేయుటకు డిగ్రీ మరియు MS-Office అర్హత కలిగిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 93941 44222

■ హాస్టల్ ఇన్‌ఛార్జీలు, క్లాస్ ఇన్‌ఛార్జీలుగా వర్క్ చేయటానికి పురుషులు కావలెను. జీతం: 10,000/– నుండి 18,000/– వరకు ఇవ్వబడును. మరియు ఉచిత భోజనము వసతి కల్పించబడును. విద్యార్హతలు: ఇంటర్, డిగ్రీ, వయస్సు: 23+, పని చేయు స్థలము:గుంటూరు. మాస్టర్‌మైండ్స్ కాలేజ్. సంప్రదించగలరు. సెల్: 92484 45648

■ కారు డ్రైవర్లు కావలెను. కనీసం 5 సం.లు అనుభవంగల Fortuner, Innova & ఏ కారైనా నడిపే అనుభవం గల యువకులు ఏ ప్రాంతం వారైన కావలెను. 89779 37517, 89781 11397

■ HDFC బంలో P/F టీం మేనేజర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. రిటైర్డ్ గృహిణులు ఇన్సూరెన్స్ ఏజెంట్స్ రియల్ ఎస్టేట్స్ టీచర్స్ మార్కెటింగ్ వారికి ప్రాధాన్యం జీతం+ఇన్సెంటివ్స్ వ॥30 TO 50సం॥లు Qly: ఇంటర్ ✆ 97015 69618.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573833520, 9059833520.

■ రామకృష్ణ గ్రూపు (Man Power Supply Company) VJA-HYD. అన్ని రకాల ఆఫీసు/ కంపెనీ/ వ్యాపార సంస్థలకు లేడీ రిసెప్షనిస్టులు, టెలీకాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, సూపర్ వైజర్లు, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, మేనేజర్లు, టీం లీడర్లు, AGM, GM, PRO's, అకౌంటెంట్స్, మార్కెటింగ్ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్, HR, డ్రైవర్లు, హౌస్ కీపింగ్ స్టాఫ్, సెక్యూరిటీ గార్డ్స్, స్కిల్డ్ /అన్‌స్కిల్డ్ లేబర్ M/F, VRS/Ex. ఆర్మీ స్టాఫ్ కావలెను. ✆ 9281452836, 9281452837

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులకు, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18K. Ph: 9848571888/ 9160900024

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ఎడిషన్
రూ.475/- మాత్రమే (జీఎస్టీ)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెల్‌నంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

R.P. No.138/2018 in O.A. No.755/2016

(1) బ్యాంక్ ఆఫ్ ఇండియా, చెంచుపేట బ్రాంచ్, తెనాలి [illegible] ఓ.ఎ. నెం.755/2016 [illegible] 16.02.2018 [illegible]

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.31,70,983/- [illegible] ఆర్.పి. నెం.138/2018 [illegible]

(CD-1) [illegible]
(CD-2) [illegible]
(CD-3) [illegible]
(CD-4) [illegible]
(CD-5) [illegible]
(CD-6) [illegible]

(3) తేది 31.08.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 62,15,783.91 (తేది 31.08.2023 వరకు [illegible]

(4) [illegible] https://www.bankeauctions.com [illegible]

బిడ్లు సమర్పించుటకు చివరి తేదీ: 03-11-2023 సా॥ 4 గం.ల వరకు వేలం తేదీ: 06-11-2023

షెడ్యూలు	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్	ఎ. 1.99 సెంట్లు వ్యవసాయ/పల్లం భూమి	రూ. 1,92,87,400/-	రూ. 19,28,740/-	రూ. 1,00,000/-	ఉ॥11.00 - మ॥ 12.00 గం.ల వరకు

* [illegible]

(5) [illegible] https://www.bankeauctions.com [illegible] సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, [illegible] శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ మెయిల్: andhra@c1india.com

(6) [illegible] https://www.bankeauctions.com [illegible]

(7) [illegible] Intermediary Inward Outward Remittance [illegible] 864690200000033, IFSC Code: BKID0008646 [illegible] 04.11.2023 [illegible]

(8) [illegible] (ఫోన్ నెం.9059928333, 08811-229214), [illegible] Chenchupeta. Visakhapatnam@bankofindia.co.in & Vijayawada.Legal@bankofindia.co.in [illegible]

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూలు (డాక్యుమెంట్ నెం.3597/2005, తేది: 04.07.2005 మరియు డాక్యుమెంట్ నెం. 405/2006 తేది 06.02.2006 ప్రకారం CDR-5 కు చెందిన ఆస్తి) :

[illegible]

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.16-09-2023 న జారీచేయడమైనది)

సం/- [illegible] రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం